కలెక్టర్‌ను కలుసుకున్న గ్రంథాలయ చైర్మన్ అంజయ్య

కలెక్టర్‌కు పూలమొక్కను అందచేస్తున్న అంజయ్య

రాయికోడ్, నవంబరు 13, ప్రభాతవార్త: జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియామకం అయిన గొల్ల అంజయ్య బుధవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని మర్యాద పూర్వంగా కలెక్టరేట్‌లో కలుసుకుని పూలమొక్కను అందచేశారు. గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని అంజయ్య కలెక్టర్‌కు విన్నవించారు. అంతకు ముంఉ గ్రంథాలయ చైర్మన్‌గా నియామకం అయినందుకు అంజయ్యకు కలెక్టర్ వల్లూరు క్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

బూర్గుపల్లిలో చిరుత సంచారం

గాలింపు చర్యలు చేపట్టిన ఫారెస్ట్ అధికారులు

సిద్దిపేట అర్బన్, నవంబరు 13, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండలం బూర్గుపల్లి గ్రామ శివారులో చిరుతతో పాటు రెండు చిరుత పిల్లల కలకలం రేపింది. రైతుల సమాచారంతో సిద్దిపేట ఫారెస్ట్ అధికారులు పులి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. బూర్గుపల్లి గ్రామ శివారులోని పులి సంచరించింది అనే అనుమానం ఉన్న ప్రదేశంలో ట్రాకింగ్ కెమెరాలు పులి బోనును ఏర్పాటు చేశారు. పులి పులి పిల్లల సంచారం విషయంపై సిద్దిపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విక్రముద్దీన్ మాట్లాడుతూ బూర్గుపల్లి శివారులో కొన్ని పాదముద్రలు గుర్తించినా..అవి చిరుత పాత ముద్రలే అని కన్ఫామ్ చేయలేకపోతున్నామని ఫారెస్టు అధికారులు తెలిపారు. గ్రామస్తులు రాత్రివేళ నలుగురు ఐదుగురు కలిసి వెళ్లాలి కానీ ఒంటరిగా తిరుగొద్దన్నారు. టార్చ్‌లైట్ వెంట తీసుకెళ్లాలని అధికారులు సూచించారు. గ్రామస్తులకు పులి తారాస పడితే తమకు సమాచారం అందించాలన్నారు.

చెట్ల పొదల్లో దొరికిన శిశువును అసుపత్రిలో అప్పగిస్తున్న మహేందర్

చెట్ల పొదల్లో అప్పుడే పుట్టిన అడశిశువు లభ్యం

కొండపాక, నవంబరు 13, ప్రభాతవార్త : చెట్ల పొదల్లో అప్పుడే పుట్టిన శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదలివెళ్లారు. 108 సిబ్బంది తెలిపిన వివరాలు... బుధవారం దుద్దెడ గ్రామంలోని పల్లె వాడకట్టు సమీపంలో అప్పుడే పుట్టిన ఆడశిశువును గుర్తు తెలియని వ్యక్తులు చెట్ల పొదల్లో వదలి వెళ్లిపోయినట్లు దుద్దెడ మాజీ సర్పంచ్ అరెపల్లి మహదేవ్‌కు సమాచారం అందడంతో అయన అక్కడకు వెళ్లి 108కు సమాచారం అందించారు. సమాచారం అందగానే హుటహూటిన అక్కడకు వెళ్లి శిశువుకు 108 టెక్నిషియన్ బైండ్ల మహేందర్, 108 కాల్ సెంటర్ డాక్టర్ దుర్గప్రసాద్ సలహాలతో శిశువుకు ప్రాథమిక చికిత్స అందిస్తు సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించి, డ్యూటీలో ఉన్న డాక్టర్ గ్రీష్మకు సిబ్బంది సమక్షంలో సురక్షితంగా శిశువును అందిదంచినట్లు తెలిపారు.

స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

ఈవో బాలాజీ

కొమురవెల్లి, నవంబరు 13,ప్రభాతవార్త : శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాయంలో 2024-25కుగాను స్వామివారి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా తగు ఏర్పాట్లు చేయడంతోపాటు పలు నిర్మాణాలను చేపట్టడం జరిగిందని ఈవో బాలాజీ తెలిపారు.బుధవారం ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్వామివారి కళ్యాణం వేదిక ఏర్పాటు, జాతం సందర్భంగా చలువ పందిళ్లు, స్వామి వారి కళ్యాణం, మహా శివరాత్రి, అగ్నిగుండాల సందర్భంగా ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ తదితర పనులను కమిషనర్ ఉత్తర్వులకు అనుగుణంగా ఇ-టెండర్ ద్వారా నిర్వహించడం జరుగుతుందన వివరించారు. దేవాలయంలో రూ.12 కోట్లతో క్యూలైన్ కాంప్లెక్స్ పనులు నిర్మాణం జరుగుతున్నాయని 60 శాతం పనులు పూర్తి కావచ్చాయని తెలిపారు. మహామండప విస్తరణ, 10 దుకాణల సముదాయం, గదుల ధర్మశాల నిర్మాణం, ద్వారములకు వెండి తొడుగు, వివిధ దేవాలయాల నిర్మాణాలు, స్వామి వారి స్వర్ణకిరీటం తదితర పనులు రూ.20 కోట్లతో జరుగుతున్నాయన్నారు. స్వామి వారి అన్నదాన వితరణ ప్రతినిత్యం 50 మంది నుంచి 100 మందికి ఆదివారం 100 నుంచి 200 మందికి పెంచడం జరిగిందన్నారు. స్వామి వారి ఆలయంలో జరుగుచున్న పలు అభివృద్ధి పనులను జారతలోపు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకరావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వద్దు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, నవంబరు 13, ప్రభాతవార్త: పటాన్‌చెరు జిహెచ్ఎంసి పరిధిలోని భారతీనగర్, రామచంద్రపురం పటాన్‌చెరు డివిజన్ల పరిధిలో పారిశుధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని, ప్రతి కాలనీలో నిరంతరం చెత్త సేకరణ చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి అధికారులు, రాంకీసంస్థ ప్రతినిధులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ల పరిధిలో చెత్త సేకరణకు వినియోగిస్తున్న వాహనాలు సరిగా పనిచేయడం లేదని తెలిపారు. కాలనీలో, రహదారులలో సేకరించిన చెత్తను తక్షణమే సంబంధిత వాహనాలలో తరలించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం నాలుగు గంటల నుండి పారిశుధ్య కార్మికుల విధులు ప్రారంభం ..

ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

హత్నూర నవంబరు 13, ప్రభాతవార్త: రైతుల నుండి ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుదవారం హత్నూర మండలం చందాపూర్, పల్సనూరు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రికార్డులు తనిఖీ చేశారు.కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు వెంటనే ట్యాబ్‌లలో నమోదుచేయాలని అన్నారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు దాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా కొనుగోలు చేసిన దాన్ని వివరాలు వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. దళారులను ఆశయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమయ్యే అన్నిరకాల చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు పంట వివరాలు తప్పుగా నమోదు చేయడం వల్ల ట్యాబ్ లోఎంట్రీ ఆలస్యం జరుగుతుందని నిర్వాహకులు కలెక్టర్‌కు తెలిపారు.వెంటనే పంట వివరాలు సరి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జడ్పీ డిప్యూటి సీఈఓ ఆర్.స్వప్న, తహసీల్దార్ పర్వీన్‌షేక్, ఎంపిడిఓ శంకర్ సమైక్యసంఘాలు ప్రతినిధులు ,వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

చందాపూర్ కొనుగోలు కేంద్రంలో ధాన్యంను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజల సహకారంతో సమగ్ర సర్వే పూర్తి చేస్తాం

జిల్లాలో ఇప్పటివరకు 33 శాతం పూర్తి.. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం.. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

రామాయంపేట, నవంబరు 13, ప్రభాతవార్త : జిల్లాలో ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం రామాయంపేట మున్సిపాలిటీలో కుటుంబ సర్వేను మున్సిపల్ కమిషనర్ దేవేందర్, తహసీల్దార్ రజినితో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క నిరుపేదకి అందించాలనే లక్ష్యంతోనే సమగ్ర సర్వేకి శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 20 వేల కుటుంబాలకు గాను 1600 మంది ఎన్యూమరేటర్స్, 170 మంది సూపర్‌వైజర్‌లను నియమించుకొని సర్వే ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 33 శాతం సర్వే ప్రక్రియ పూర్తి చేశామని, పూర్తిస్థాయిలో పది రోజులలో చివరి దశకు చేరుకుంటుందని చెప్పారు.ప్రజలందరూ ఎటువంటి సందేహాలకు గురికాకుండా, నిరభ్యంతరంగా కుటుంబ సర్వే వివరాలు అందించి ఎన్యుమరేటర్లకు సహకరించాలన్నారు. సర్వే ఫారంలో ప్రధాన ప్రశ్నలలో ఎలాంటి సమస్య ఎదురైన పక్షములో వెంటనే ఎన్యూమరేటర్స్, సూపర్‌వైజర్లు మరింత సమాచారం తెలుసుకోవడం కోసం ప్రణాళిక శాఖ నుండి అందించినటువంటి ఎన్యూమరేటర్స్ మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు సవరించుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను పరిశీలించడానికి మున్సిపల్‌కమిషనర్, తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారులు పనిచేస్తున్నారని చెప్పారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగం పుంజుకుందని 40 సెంటర్లకుగాను ట్యాగింగ్ చేయడం జరిగిందని తెలిపారు. డిఫాల్ట్ మిల్లర్స్ 25 శాతం ఫెనాల్టీ కట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ విషయంలో మిల్లర్స్ ముందుకు వచ్చినట్లు చెప్పారు. త్వరలో ఇంకా 40 రైల్‌మిల్స్ అందుబాటులోకి వస్తాయని, కొనుగోలు వేగం పుంజుకుంటుందని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం భద్రపరచడానికి కొన్ని గోడౌన్స్ అదుబాటులోకి ఉంచామన్నారు. వాతావరణ అసమతుల్యతను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు సెంటర్లో అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా టార్పలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు.జిల్లాలో ఈసారి ధాన్యం ఎక్కువ మొత్తంలో ధాన్యాన్ని ఇతర జిల్లాలకు తరలించేందుకు సివిల్ సప్లై కమీషనర్ వారికి అలాట్మెంట్ ఇవ్వాలని ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోలు సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమస్యల నివృత్తికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 9281103685 నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు సమస్యలు నివృత్తి చేసుకోవచ్చని రైతులకు సూచించారు.

రామాయంపేటలో సగగ్ర సర్వేను పరిశీలిస్తున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

గ్రూప్3 పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మున్సిపాలిటి, నవంబరు 13, ప్రభాతవార్త: టిజిపిఎస్ గ్రూప్3 పరీక్షలు ప్రశాంతంగా పగడ్బందీగా నిర్వహించాలని, అభ్యర్థులు ఒరిజినల్ ఐడీలతో పరీక్ష కేంద్రాలకు రావాలి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి. అన్నారు. బుధవారం టిజీపీఎస్సీ గ్రూప్3 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్, స్ట్రాంగ్ రూమ్, జాయింట్ కస్టోడియన్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్‌తో నిర్వహించిన ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1 పరీక్ష, సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ 2 పరీక్షఉంటుందని,18 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 3 పరీక్ష ఉంటుందని కలెక్టర్ తెలిపారు. టిజిపిఎస్సి గ్రూప్ 3 పరీక్షలు సజవుగా, ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. సంగారెడ్డి జిల్లాలో 15123 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్ష రాస్తున్నారని వీరి కోసం 49 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి, జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. పరీక్ష జరిగేటప్పుడు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని,పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని సంబందిత అధికారులకు ఆదేశించారు, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఏఎన్ఎం, మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో దనపు కలెక్టర్ చంద్రశేఖర్ , అదనపు ఎస్పీ సంజీవరావు, జాయింట్ కస్టోడియన్, చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ క్రాంతి వల్లూరి

సాగుకు సిద్ధమయ్యే రైతులు వరి కొయ్యలను కాల్చవద్దు

హుస్నాబాద్ రూరల్, నవంబరు 13,ప్రభాతవార్త : యాసంగి పంట సాగుకు సిద్ధమౌతున్న రైతులు ప్రస్తుతం కోసిన వరి కొయ్యలను పొలంలోనే కాలుస్తున్నారని అలా చేయడం వల్ల నేలా సారం కోల్పోతుందని వ్యవసాయ విస్తరణ అధికారి సబిహ అన్నారు. బుధవారం మండలంలోని పందిల్ల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతులు వరి కొయ్యలను కాల్చడం ద్వార వాతావరణం కాలుష్యం కావడంతో పాటు భూసారం తగ్గడం,ముఖ్యంగా వరిపంటకు మేలు చేసే మిత్ర పురుగులు మరణించి పంట దిగుబడి తగ్గుతుందన్నారు.సాగుకు సిద్ధమయ్యే రైతులు వరికొయ్యలను కాల్చకుండా పొలంలోనే కలియ దున్నడం ద్వార అది సేంద్రీయ ఎరువుగా మారి పంట దిగుబడి పెరుగుతుందన్నారు.పొలం దున్నే ముందు సింగిల్ సూపర్ ఫాస్ఫెట్ పొలంలో చల్లితే కొయ్యలు త్వరగా కుళ్లిపోయి ఎరువుగా మారుతుందన్నారు. తద్వార రసాయణ ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చన్నారు.

సిసి కెమెరాలతో నేరాల సంఖ్య తగ్గుతుంది

గజ్వేల్ ఎసిపి పురుషోత్తంరెడ్డి

కొండపాక, నవంబరు 13, ప్రభాతవార్త : ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమని గజ్వేల్ ఎసిపి పురుషోత్తంరెడ్డి అన్నారు.బుధవారం కొండపాకలో ఆయన 13 సిసి కెమెరాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిసి కెమోరాలున్న గ్రామాల్లో నేరాల సంఖ్య తగ్గిందన్నారు. ప్రతి గ్రామంలో సిసి కెమోరాలు ఏర్పాటు చేసుకోవాలని అయన సూచించారు. వ్యాపారులు, ప్రజల సహకరంతో ప్రతి గ్రామంలో సిసి కెమోరాలను ఏర్పాటు చేసుకొవాలన్నారు. అయన వెంట తొగుట సిఐ లతిఫ్, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొండపాకలో సిసి కెమెరాలు ప్రారంభిస్తున్న ఎసిపి పురుషోత్తంరెడ్డి

సమగ్ర సర్వేలో తప్పులు జరగకుండా చూసుకోవాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, నవంబరు 13 ప్రభాతవార్త: సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై సంబంధిత నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే ఫారములు నింపే విధానాన్ని క్షుణ్ణంగా నోడల్ అధికారులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేపై నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ఫారములను నింపే విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, తప్పులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వే లక్ష్యాలు నెరవేర్చే బాధ్యత ఎన్యుమరేటర్లదే అని చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్యూమరేటర్లు సర్వేలో క్వాలిటీతో పాటు క్వాంటిటీని కూడా ఫోకస్ చేసుకుంటూ ఇంకా జరుగబోయే రోజులలో కూడా ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలన్నారు. సర్వేకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని బ్లాక్‌లలో ఎన్యుమరేటర్లు ద్వారా సర్వే ప్రక్రియ కొనసాగించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని, కొనుగోలు సమస్యలపై రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సవ్యంగా జరిగేలా చర్యలు చేపట్టాలని నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాసరావు, సీపీవో బద్రీనాథ్, డీపీవో యాదయ్య, సంబంధిత ఇతర నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

చిన్నకోడూరు, నవంబరు 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ శివారులోని రాజీవ్ రహదారిపై కారు టైరు పగిలి అదుపుతప్పి డివైడర్ మధ్యలో నుంచి పక్కకు వెళ్లి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొంది. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కోహెడ పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పెంబర్తి రవి(38) విధులు ముగించుకొని షిఫ్ట్ కారు (టిఎస్36ఎల్5182)లో సిద్దిపేటకు వస్తుండగా ఇబ్రహీంనగర్ శివారులోని రాజీవ్ రహదారిపై కారు ముందు టైరు పగిలి అదుపుతప్పి డివైడర్ మధ్యలో నుంచి సిద్దిపేట నుంచి కరీంగనర్ వైపు వెళ్తున్న ఆర్టీసి బస్సును ఎదురుగా ఢీ కొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామానికి చెందినవాడని తెలిపారు. మృతుడికి భార్య సౌమ్య, కుమారుడు, కూతురు ఉన్నట్లు చెప్పారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

రేజింతల్‌లో వివాహిత ఆత్మహత్య

న్యాల్‌కల్, నవంబరు 13, ప్రభాతవార్త: భర్తకు దూరంగా ఉంటున్న వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన పోలీసు ఠాణా పరిధిలోని రేజింతల్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ చెల్లా రాజశేఖర్ కథనం ప్రకారం... రేజింతల్ గ్రామానికి చెందిన బేగరి అడివప్ప కుమార్తె చిల్క ముత్తమ్మను మండల పరిధిలోని హద్నూర్‌గ్రామానికి చెందిన చిల్క జగప్పకు 20 సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. అయితే కుటుంబంలో తలెత్తిన గొడవలతో 10 సంవత్సరాల నుంచి మత్తమ్మ భర్తకు దూరంగా ఉంటూ పుట్టిల్లు రేజింతల్‌లో కూలి పనులు చేసుకుంటూ రేకుల షెడ్డు వేసుకుని జీవనం సాగిస్తోందన్నారు. పెద్ద కుమార్తె వివాహం జరిపించిన మత్తమ్మ చిన్నకుమార్తెతో కలిసి జీవనం సాగిస్తోందన్నారు. కొంత కాలంగా మత్తమ్మ ఆరోగ్య పరిస్థితి బుగుండటం లేదన్నారు. అయితే ఎప్పటిలాగే బుధవారం కూలి పనికి వెళుతున్నానని చెప్పి వెళ్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 98లో సంగమేశ్వర్‌రెడ్డికి చెందిన వ్యవసాయ భూమిలో వేప చెట్టుకు ఉరిపెట్టుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు. మృతురాలి అన్న అటుగా బహిర్భూమికి వెళ్లగా అక్కడ చెట్టుకు ఊగిసలాడుతూ కానవచ్చిందన్నారు. మృతురాలి సోదరుడు బేగరి గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ వివరించారు.

ఔటర్ రింగ్ రోడ్డుపై బోల్తా కొట్టిన వాహనం

ఇద్దరి పరిస్థితి విషమం..ముగ్గురికి స్వల్ప గాయాలు

ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన కారు

అమీన్‌పూర్, నవంబరు 13 ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుల్తాన్‌పూర్ సమీపంలో ఔటర్‌రింగ్ రోడ్డుపై అతి వేగంగా ప్రయాణించడం వల్ల క్వాలిస్ వాహనం బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. వాహనం నుజ్జు నుజ్జు అయింది. వివరాల ప్రకారం వాహనంలో ప్రయాణిస్తున్న వ్యక్తులు శంకర్‌పల్లి మండలం దోబీపెట్ గ్రామానికి చెందిన యువకులుగా గుర్తించారు. మొయినాబాద్ మండల్ రెడ్డిపల్లిలో జరిగిన ఓ ఫంక్షన్‌కు హాజరై అక్కడ నుండి అర్ధరాత్రి ముత్తంగి స్వీట్ హార్ట్ హోటల్లో టీ తాగుదామని వచ్చి అక్కడనుండి యాదగిరిగుట్ట వెళ్లే క్రమంలో సుల్తాన్ పూర్ ఔటర్ రింగు రోడ్డు వద్ద వేగంగా ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి బోల్తా కొట్టడంతో క్వాలిస్ వాహనంలో ప్రయాణిస్తున్న ఆరు మంది యువకులు చరణ్, వివేక్, మహేందర్, చింటూ, బబ్లు, సతీష్‌లకు తీవ్ర గాయాలు అయ్యాయి. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను పటాన్‌చెరులోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

830 గ్రాముల గంజాయి పట్టివేత

ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

కోహెడ, నవంబరు 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని చెంచెల్ చెరువుపల్లి గ్రామంలో బుధవారం 830గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ రూప తెలిపారు. చెంచెల్‌చెరువుపల్లి గంజాయి ఉందని నమ్మదగిన సమాచారం రావడంతో జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాసమూర్తి ఆదేశాలమేరకు గ్రామానికి చెందిన నారోజు గణేష్‌చారి నుంచి 830 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం హుస్నాబాద్ సీఐ పవన్‌కు అప్పగించినట్లు తెలిపారు. విచారణ అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

కళ్లముందే కారు చోరీ

చోరికి గురైన కారు

నాగల్‌గిద్ధ, నవంబరు 13, ప్రభాతవార్త: కళ్ల ముందు కారు చోరీకి గురైన సంఘటన మండల పరిధిలోని మోర్గి చౌరస్తా సమీపంలో బుధవారం చోటు చేసుకుంది.ఎస్ఐ బి.సాయిలు కథనం ప్రకారం...మనూర్ మండలం ఉసిరికె పల్లి గ్రామానికి చెందిన బోగ్గ విష్ణు ఏపి 23 ఎడి 9666 కారులో ఈ నెల 11న రాత్రి 11 గంటలకు బీదర్‌కు వెళుతుండగా మూత్ర విసర్జన కోసం కారును రోడ్డుపక్కన ఆపి మూత్ర విసర్జన చేస్తుండగా ఆదే సమయంలో వెనుక నుంచి బులేరో వాహనంలో ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆగిఉన్న కారును ఎత్తుకుని వెళ్లిపోయారన్నారు. విష్ణు విషయాన్ని బంధువులు, స్నేహితులు, సన్నిహితులకు సమాచారం అందించినా ప్రయోజన లేకపోవడంతో బుధవారం పోలీసు ఠాణాలో

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు : ఎసిపి శ్రీనివాస్ రెడ్డి

ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, నవంబర్ 13 ప్రభాతవార్త: సైబరాబాద్ పోలీస్ కమీషనర్ ఆదేశాలమేరకు మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. దృవపత్రాలు సరిగాలేని, నిబంధనలు ఉల్లంఘించిన ఆటోలను స్టేషన్ తరలించారు. ఈసందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తమ వాహానాలకు సంబంధించి అన్ని దృవపత్రాలను కలిగి ఉండాలన్నారు. నిబంధనల మేరకు ప్యాసింజర్లను ఎక్కించుకోవాలని, పరిమితి మంచి ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోకు భీమా ఎప్పటికప్పుడు రెన్యూవల్ చేసుకోవాలని, యూనిఫారం దరించాలని సూచించారు. ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆటోకు భీమా లేదని నిర్ధారణ అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడంతో పాటు సమీప పోలీస్‌స్టేషన్‌లో మీదృవపత్రాలను సమర్పించి కోడ్ వేయించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐ సతీష్, డిఐ సతీష్, ఎస్సైలు శంకర్, రంజిత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు

మంచినీటి సమస్యను పరిష్కరించాలి : శ్రీనివాస్

వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్

నిజాంపేట్, నవంబర్ 13, ప్రభాతవార్త

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ బోర్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రమోహన్‌ను బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచినీళ్లకు సంబంధించిన అనేక సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలపై అనేక సార్లు పిర్యాదు చేసిన సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. పేద ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో నీళ్ల వినియోగం ఎక్కువ ఉంటుంది. అదే ధనికులు వుండే ప్రాంతాలలో నీళ్ల వినియోగం తక్కువగా ఉంటుందని అన్నారు. కానీ ఇక్కడ వాటర్ బోర్డు వారు ధనవంతులకు ఎక్కువ పేద ప్రజలకు తక్కువ నీళ్ల సప్లై చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నిజంపేట్ 33వ డివిజన్ మదర్ థెరిసా విగ్రహం నుండి దాదాపు విజయ్ టింబర్ విల్ల వరకు ప్రతిసారి ఐదుగంటలు నీళ్ల సప్లై వస్తుందని అంటే దేనికి సంకేతం అని ప్రశ్నించారు. పేద ప్రజలు నివసించే ఇంద్రన్న కాలనీ, ఎన్టీఆర్ నగర్, సాయినగర్, రాజీవ్‌గాంధీ నగర్, ఇందిరమ్మ ఇల్లులు, రాజీవ్ గృహకల్ప, నిజాంపేట్ విలేజ్, జర్నలిస్ట్ కాలనీ లాంటి ప్రాంతాలలో తప్పనిసరిగా మంచినీళ్లు సప్లై చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, రవీందర్‌రావు, ఆశీ యాదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర సన్నాహక సమావేశంలో పాల్గొన్న బాల్ రెడ్డి

అత్తాపూర్ నవంబరు13,ప్రభాతవార్త :

రాబోయే రోజుల్లో 119 అసెంబ్లీలో పాదయాత్ర చేయాలని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పాదయాత్రకు సంబంధించిన పలు విషయాలను చర్చించారు.సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ప్రేమేందర్ రెడ్డి, దుగ్గల్ల ప్రదీప్ కుమార్, కాసం వెంకటేశ్వర్లు ,ప్రకాష్ రెడ్డి ,కొల్లి మాధవి, వీరేందర్ గౌడ్ ,శ్రీ వర్ధన్ రెడ్డి ,సుభాష్ ,బొక్క బాల్ రెడ్డి ,శోక్ రెడ్డి భరత్ గౌడ్ ఆనంద్ గౌడ్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

టెక్ మహీంద్రా కళాశాలలో ర్యాగింగ్ కలకలం..? విద్యార్థిపై కేసు నమోదు.

దుండిగల్, నవంబర్ 13 ప్రభాతవార్త: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లిలోని టెక్ మహీంద్రా కళాశాలలో ఓ విద్యార్థి సహా విద్యార్థినిపై చేయి చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెలితే నగరానికి చెందిన పాల్వంచ దినేష్ అనే యువకుడు టెక్ మహీంద్రా కళాశాలలో బిబిఎ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడు. బుదవారం తరగతి గదిలో తన సహా విద్యార్థిని మర్యాద ఇవ్వడం లేదు అనే కారణంతో ఆమెపై చేయి చేసుకున్నాడు. ఈఘటనతో తరగతి గదిలోని విద్యార్థులు ఉలిక్కి పడ్డారు. ఈవిషయమై బాధితురాలు దుండిగల్ పోలీసులను ఆశ్రయించి తనపై చేయిచేసుకున్న యువకుడిపై ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నార్సింగి మార్కెట్ కమిటీ పాలకవర్గంను అభినందించిన జ్ఞానేశ్వర్

నార్సింగి, నవంబర్ 13 ప్రభాతవార్త : నార్సింగి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులందరిని బుధవారం రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అభినందించారు. మర్యాదపూర్వకంగా నూతన కమిటీ చైర్మన్ కట్ట వేణు గౌడ్, డైరెక్టర్లు శేఖర్‌బాబు యాదవ్, అరికె మల్లేష్, తలారి ప్రేమ్ కుమార్, సాధిక్ తదితరులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను ఆయన ఇంటికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా నూతన ఆయన నూతన కమిటీ ప్రతినిధులందరికి పుష్పగుచ్చాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలు, మహిళలు, యువత ఎదుగుదలకు పెద్దపీట వేస్తుందని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి భావి తరాల బాగు కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకొంటున్నారని తెలిపారు. హైదరాబాద్‌ను విశ్వ నగరంగా మార్చడం కోసం, మూసీని ప్రక్షాళన చేసేందుకు ఎవరు ఎన్ని రకాలుగా అడ్డంకులు సృష్టిస్తున్నా వెరువకుండా ముందడుగు వేస్తున్నారన్నారు. నార్సింగి మార్కెట్‌ను ఆధునీకరించి, పశువుల సంతతో పాటు రైతుబజార్‌ను, మాంసపు విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదాయాన్ని పెంచేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలని జ్ఞానేశ్వర్ సూచించారు.

వ్యవసాయ అవసరాలను తీర్చడమే లక్ష్యం

వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారంలో నిమగ్నమైన, అహ్మదాబాద కు చెందిన మెర్క్యురీ ట్రేడ్ లింక్స్ లిమిటెడ్ (బీఎస్ఈ 5124 15) వారి రూ.48.95 కోట్ల రైట్స్ ఇష్యూ 2024 7న సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమవుతుంది.రైట్స్ ఇష్యూ ద్వారా సమీకరించిన ని ధులను కంపెనీ వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు,ఇష్యూ ఖర్చులు, సాధారణ కార్పొరేట్ తదితరాలకు వినియోగించనున్నట్లు వెల్లడించింది.

నైపుణ్యం సాధిస్తేనే డిగ్రీపట్టాకు విలువ : హెచ్‌సియు ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రావు

నిజాంకళాశాల మూడవ స్నాతకోత్సవంలో డిగ్రీ పట్టాలు, గోల్డ్‌మెడల్స్ ప్రదానం

రవీంద్రభారతి, నవంబరు 13 ప్రభాతవార్త :

విద్యార్థులు చదువులో రాణిస్తూ విద్యలో నైపుణ్యతను సాధిస్తేనే పొందిన డిగ్రీ పట్టాకు విలువ, అద్భుత అవకాశాలు అందిపుచ్చుకోగలరని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య బి.జగదీశ్వర్‌రావు అన్నారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం ఉదయం జరిగిన నిజాం కళాశాల మూడవ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బి.జె.రావు ఆకాశమే హద్దుగా విద్యార్థులు ఎదగాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నోరకాల సదవకాశాలను దక్కించుకోవాలని సూచించారు. విద్యార్థులు ముఖ్యంగా విద్యనందించిన సంస్థలను, తల్లిదండ్రులను, తమ ప్రాంతాన్ని, విద్యాబోధన చేసిన గురువులను మరచిపోవద్దని హితవుపలికారు. సమాజ నిర్మాణంపట్ల తమ బాధ్యతను గుర్తెరిగి నడచుకోవాలన్నారు. మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎం.కుమార్ విద్యార్థులు ఆలోచనపరులు, నూతన ఆవిష్కర్తలు, దేశసంపద, భావిభారత నాయకులని పేర్కొన్నారు. వారు దేశ సర్వతోముఖాభివృద్ధి, సామాజికమార్పుకు తమవంతు కృషిచేయాలన్నారు. నూతన ఆవిష్కరణలకు, సామాజిక బాధ్యతను నెరవేర్చడంలో, ప్రపంచస్థాయి విద్యను అందించడానికి ఓయు విశేషకృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా వచ్చే విద్యాసంవత్సరం నుండి హాస్టల్ వసతితోపాటు అన్నిసౌకర్యాలు కల్పిస్తామని కుమార్ చెప్పారు. నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.భీమా మాట్లాడుతూ కాలానుగుణంగా వివిధ కోర్సులను తమ కళాశాలలో ప్రవేశపెడుతూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నట్లు చెప్పారు. వివిధ యూజీ కోర్సులో మెరిట్ మార్కులు, డిగ్రీపట్టాలు సాధించిన విదార్థుల్లో తమ కళాశాల నుండి అమ్మాయిలు అధికసంఖ్యలో ఉండడం గర్వంగా ఉందని హర్షానందం వ్యక్తపరిచారు. చివరిగా ముఖ్యఅతిథుల చేతులమీదుగా గోల్డ్‌మెడల్స్, డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.రాములు, డా. చాందీపాషా, జి.ఉపేందర్‌రెడ్డి, డా. పి.మనోహర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గోల్డ్‌మెడల్స్, డిగ్రీపట్టాలను అందజేస్తున్న విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు ఎం.కుమార్, బి.జగదీశ్వర్‌రావు తదితర అతిథులు

అడిక్‌మెట్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి -ఎమ్మెల్యే ముఠాగోపాల్

పనులను ప్రారంభించిన దృశ్యం

చిక్కడపల్లి, నవంబరు 13 ప్రభాతవార్త:

అడిక్‌మెట్ డివిజన్ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బుధవారం అడిక్‌మెట్ డివిజన్‌లోని బాలాజీనగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో వాటర్‌బోర్డు ఏఈ శివప్రసాద్, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, స్థానిక డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సురేందర్, నేతలు శ్యామ్‌సుందర్ చిట్టి, నేతా శ్రీను, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, సుధాకర్‌గుప్త, రవియాదవ్, కొండపల్లి మాధవ్, ముషీరాబాద్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, బల్ల ప్రశాంత్, బస్తీ వాసులు మహేష్‌రెడ్డి, మాణిక్ ప్రభు, నర్సింగరావు, రమేశ్, భాసనకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒ.యూలో సిఎం బిష్టిబొమ్మ దగ్ధం

తార్నాక, నవంబర్ 13 ప్రభాతవార్త: ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద బుధవారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిషిబొమ్మను దగ్ధం చేశారు. వికారాబాద్ జిల్లాలో లగచర్లలో రైతులు భూమిని అక్రమంగా సేకరించేందుకు ప్రయత్నిస్తున్న అధికారులను అడ్డుకున్నందుకు రైతులతో సహా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపిస్తూ నిరసన చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విధ్యార్థి నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తన అల్లుడి కోసమే ఫార్మా గిల్లుడు చేస్తున్నారని మండిపడ్డారు. ఫార్మా సిటీ కోసం కేసీఆర్ సర్కార్ సేకరించిన 12 వేల ఎకరాలు సిద్ధంగా ఉన్న వాటిని కాదని తన అల్లుడి కోసం ఫార్మాక్లస్టర్ల పేరుతో రైతుల భూములు గుంజుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ గౌడ్, రవి, నాగారం ప్రశాంత్, నరేష్, శ్రీనునాయక్, నాగేందర్ రావు, అవినాష్, శ్రీకాంత్, పవన్, సాయితో పాటు పలువురు బీఆర్ఎస్వీ విద్యార్థి నేతలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలను పరిష్కరిస్తాం : కార్పొరేటర్

బస్తీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్, నవంబర్ 13 ప్రభాతవార్తః మోండా మార్కెట్ డివిజన్‌లో తాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. తాగునీటీ సమస్యలపై ఫిర్యాదులు అందడంతో కార్పొరేటర్ వడ్డెర బస్తీలో అధికారులతో పాటు పర్యటించారు. కొన్నిచోట్ల వాల్వ్ లను మార్పించారు. కాగా వడ్డెరబస్తీలో తాగునీటి సరఫరా ను మెరుగుపర్చినట్లు కార్పొరేటర్ వివరించారు. మరికొన్ని రోజుల్లో తాగునీటి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిం చడానికి కృషి చేస్తానని వివరించారు.

ఘనంగా ఏక్తా పర్వ్ ముగింపు వేడుకలు

జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభిస్తున్న దృశ్యం

కంటోన్మెంట్, నవంబర్ 13 ప్రభాతవార్తః తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో జరిగిన మూడు రోజుల జాతీయ రాష్ట్రీయ ఏక్తా పర్వ్ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే థీమ్‌తో నిర్వహించిన ఈ ఈవెంట్‌లో 25 కేంద్రీయ విద్యాలయ సంగతన్ ప్రాంతాల నుండి పాఠశాలలు ఒకచోరట చేర్చారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా బ్రిగేడియర్ ప్రశాంత్ హల్గేరి, హెచ్‌క్యూ టీఏటీఏ సికింద్రాబాద్, డైరెక్టర్ ఎడ్యుకేషన్, గౌరవ అతిథి టీ.ప్రభుదాస్, కేవీకే ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్‌లు పాల్గొన్నారు. వీరికి తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ఘన స్వాగతం పలికారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఎన్నో కఠిన పరీక్షలతో కూడికున్నది ఆర్పీఎఫ్ ఉద్యోగం : ఎమ్మెల్యే శ్రీగణేష్

ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కంటోన్మెంట్, నవంబర్ 13 ప్రభాతవార్తః

దేశ సరిహద్దులో సైనికులు దేశాన్ని కాపాడడానికి ఎలా సేవలు అందస్తున్నారో దేశంలోపల నిత్యం రైల్వేలకు, ప్రయాణికులకు రక్షణ కల్పిస్తున్న ఆర్పీఎఫ్ సిబ్బంది సేవలు అందిస్తున్నారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ శ్రీగణేష్‌కు ఆశీర్వాద కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తానుకూడా ఓ ఆర్పీఎఫ్ సిబ్బంది కుటుంబానికే చెందిన వ్యక్తిగా చెప్పారు. తన తండ్రి ఆర్పీఎఫ్ ఉద్యోగి అని చెప్పుకోడానికి గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డైరెక్టర్ దేవేందర్, ఆర్పీఎఫ్ రిటైర్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

కార్యక్రమంలో పాల్గొన్న సూరజ్‌భాన్ మెటర్నటి ఆసుపత్రి మెడికల్ అధికారి డాక్టర్.హనీష్

యాకుత్‌పుర,నవంబరు 13 ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ వహించాలని సూరజ్‌భాన్ మెటర్నటి ఆసుపత్రి మెడికల్ అధికారి డాక్టర్. హనీష్ అన్నారు.శాలిబండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా వ్యాధి వస్తే మెడికల్ షాపులలో మందులు కొని వేసుకోకూడదని, సమీపంలో ఉన్న వైద్యులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినారాయణ,ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్.విజయ్ కుమార్, భాస్కర్,శ్రీ దేవి,మంజుల,ప్రమీల,నవనీత,శివ ప్రసాద్, కార్యాలయం సిబ్బంది అనిల్ కుమార్,సుదేష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

శివాలయంలో భక్తులు పూజలు నిర్వహించటానికి దారి ఇవ్వాలి

మైలార్‌దేవ్‌పల్లి,నవంబరు 13 ప్రభాతవార్త :

శివరాంపల్లి ఉద్యావన కళాశాల ఆవరణలో ఉన్న పురాతన శివాలయంలో వీకర్ సెక్షన్ కాలనీ వాసులతో పాటు ప్రజలు పూజలు చేసుకోవటానికి దారి ఇవ్వాలని కోరుతూ బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,స్థానిక సంఘం సభ్యులు, ప్రజలతో కలిసి హార్టికల్చర్ వైస్ ఛాన్సిలర్ దండి రాజారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పహరీ గోడ వల్ల మహిళలు పూజలు చేయటానికి వస్తున్న సమయంలో దూరం అవుతున్నదని శివాలయంలో భక్తులు పూజలు నిర్వహించుకునే విధంగా దారి ఇవ్వాలని తెలిపారు.

కార్యక్రమంలో బిజెపి నాయకులు వై.శ్రీధర్, బాబూరావు, రజనీకాంత్,శ్రీనివాస్ గౌడ్,రాజుతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

హార్టికల్చర్ వైస్ ఛాన్సిలర్ దండి రాజారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

అంధులలో అక్షర జ్యోతిని వెలిగించిన సంఘసంస్కర్త వాలంటీన్ హాయ్ : ఎమ్మెల్యే

జీడిమెట్ల, నవంబర్ 13, ప్రభాతవార్త

అంధులలో అక్షర జ్యోతిని వెలిగించిన గొప్ప సంఘసంస్కర్త వాలంటీన్ హాయ్ అని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. బుధవారం 130 సుభాష్ నగర్ డివిజన్ లూయిస్ బ్రెయిలీ భవనం నందు వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ ఆధ్వర్యంలో వాలెంటిన్ హాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై వాలెంటిన్ హాయ్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అంధుల పట్ల జరుగుతున్న వివక్షతకు చలించి వారి కోసం 1784లో ప్రపంచంలోనే మొట్టమొదటి అంధ పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త వాలెంటిన్ హాయ్ అని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తూ సమస్యల పరిష్కారానికి వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజెబుల్డ్ సంఘ సభ్యులు చేసునతన్న కృషి అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో కూడా వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సం ఘం సభ్యులకు తన మద్దతు ఎప్పుడు ఉంటుందన్నారు. అనంతరం పలువురు అంధులు, వికలాంగులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం సంఘం సభ్యులు మాట్లాడుతూ దివ్యాంగుల బస్‌పాస్ కోసం అసెంబ్లీలో మొట్టమొదటిసారి మాట్లాడిన నాయకులు ఎమ్మెల్యే వివేకానంద్ అని అన్నారు. అదేవిధంగా సూరారం కాలనీకి బస్సు సర్వీసులను పున:ప్రారంభించాలని కరగా వెంటనే స్పందించి బస్సు సర్వీసులను పున: ప్రారంభించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడినడ, మేడ్చల్‌జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మున్నె రాజు, సోమేష్ యాదవ్, పోలే శ్రీకాంత్, వెంకట స్వామి, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఇస్మాయిల్, జావిద్, మధు, సంఘం సభ్యులు అంజయ్య, నరేందర్‌రెడ్డి, యాదయ్య యాదవ్, దేవి, శేఖర్, ఆంజనేయులు, సత్యం, వెంకట్రామయ్యలు పాల్గొన్నారు.

వాలంటీన్ హాయ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

"కార్తీక దీపోత్సవం"కు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

నార్సింగి, నవంబర్ 13 ప్రభాతవార్త :

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ మహాత్మా గాంధీ పార్కులో ఈ నెల 16.వ,తేదీన వాసవీ సంఘం ఆధ్వర్యంలో "కార్తీక దీపోత్సవం"ను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలలో పాల్గొనాలని కోరుతూ బుధవారం వాసవీ క్లబ్ ప్రతినిధులు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను ఆయన నివాసగృహానికి వెళ్లి ఆహ్వాన పత్రిక అందజేశారు. వేలాది మంది ప్రజలు పాల్గొనే ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించాలని ఎమ్మెల్యేను కోరారు. మున్సిపాలిటీలోని ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ పార్కుకు వచ్చి కార్తీక దీపాలు వెలిగించడం జరుగుతుందని వివరించారు. కార్తీక మాసంలో వెలిగించే జ్యోతి(దీపం)కు ప్రత్యేక స్థానం ఉందని, ఈ దీపాలు వెలిగించడం వలన మన జీవంతంలో అంధకారం తొలగిపోయి ఆనంద క్షణాలు వస్తాయని భక్తుల విశ్వాసం. భక్తుల విశ్వాసంను ద్విగుణీకృతం చేసేందుకు వాసవీ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్తీక దీపోత్సవంకు ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 17.వ,తేదీన మణికొండ మర్రిచెట్టు శివాలయంలో నిర్వ హించే అయ్యప్ప స్వామి మహాపడి పూజకు హాజరు కావాలని స్వాములు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ రెండు కార్యక్రమాలలో తప్పకుండా పాల్గొని దేవుడి ఆశీర్వాదాలు పొందుతానని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు.

మణికొండ మున్సిపల్ ఎంజిపార్కులో నిర్వహించే "కార్తీక దీపోత్సవం"కు రావాలని ఎమ్మెల్యేను కోరుతున్న వాసవీ సంఘం ప్రతినిధులు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కారిస్తా : ఉపకులపతి

-ఉపకులపతి డాక్టర్ రాజి రెడ్డికి సత్కారం

అత్తాపూర్ నవంబరు13,ప్రభాతవార్త :

కొండా లక్ష్మణ్ తెలంగాణా ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రాజి రెడ్డిని నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు టైం స్కేల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హార్టికల్చరల్ కాలేజీ, రాజేంద్రనగర్ ఆడిటోరియం లో శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రం లో ఉన్న రీసెర్చ్ స్టేషన్లు నుండి కాలేజీల నుండి 200 మంది ఉద్యోగులు వచ్చి సన్మానం చేశారు. తదనంతరం ఉద్యోగుల సమస్యలతో మెమొరాండం ఇచ్చారు.ఈ సందర్భంగా ఉపకులపతి సమస్యలను సానుకూలంగా విని పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియషన్ ప్రెసిడెంటు శ్రీ పోతురాజు యాదయ్య, జనరల్ సెక్రెటరీ శ్రీ తి.చెంచురామయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీ.గి. కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ.లీ. రజినీ కాంత్, రత్నం, దీపా రాణి, వంశీ కృష్ణ, తులసిరాణి యుగంధర్, వెంకటేష్, విజయ్, కురుమూర్తి, వెంకట స్వామి, బెంజిమెన్, మహబూబ్, రంజిత్, రత్నకాంత్ టైం స్కేల్ ఎంప్లాయిస్ అసోసియషన్ ప్రెసిడెంట్ శ్రీ అమీర్, వెంకన్న, రామా రావు, శ్రీను, రమణ, జగద, శ్రీకాంత్, ఉదయ్ మొదలగు వారు పాల్గొని విజయవంతం చేశారు.

స్థానిక సంస్థలలో మేరు కులస్థులకు రిజర్వేషన్లు కల్పించాలి



బిసి డెడికేషన్ కమిషన్ చైర్మన్ బి.వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేస్తున్న రాష్ట్ర మేరు సంఘం ప్రతినిధులు

చార్మినార్,నవంబరు 13 ప్రభాతవార్త : చేతి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మేరు కులస్తులకు వెనుక బడిన తరగతుల స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ రాష్ట్ర మేరు సంఘం ప్రతినిధులు మంగళ వారం బిసి డెడికేషన్ కమిషన్ చైర్మన్,రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బుసాని వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పది లక్షల మంది మేరు కులస్తులు పేదరికంతో పాటు అ

మహిళ కడుపులో నుంచి తొలిగించిన గడ్డ

సిద్దిపేట ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

మహిళా కడుపులో నుంచి 9.5 కిలోలో గడ్డ తొలగింపు

సిద్దిపేట అర్బన్, నవంబరు 13, ప్రభాతవార్త: సిద్దిపేట పట్టణంలోని లోహిత్‌సాయి అసుపత్రిలో ఆరుదైన శస్త్రచిక్సిత చేసి ఓ మహిళ కడుపులో నుంచి 9.5 కిలలో గడ్డా తొలిగించినట్లు ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ భాస్కర్ బుధవారం తెలిపారు. చేర్యాల పట్టణానికి చెందిన మహిళ కడుపు నొప్పి రావడంతోపాటు కడుపు ఉబ్బుతుందని నాలుగు రోజుల క్రితం ఆసుపత్రికి రాగా ఆమెకు స్కాన్ చేయగా కడుపులో గడ్డ ఉందని రిపోర్టులో వచ్చిందన్నారు. మంగళవారం రాత్రి ఎక్స్‌ప్లోరటోరీ లావరోటోమి సర్జరీ చేసి గడ్డను తొలిగించినట్లు తెలిపారు.సర్జరీలో తనతోపాటు వైద్యులు దేవేందర్, శ్రీయ, వెంకట్, టెక్నిషియన్స్ స్వామి,సురేష్, సైదులు, సుశీల, అయమ్మ,సిస్టర్స్ శ్రావణి, అంజలి తదితరులు ఉన్నట్లు తెలిపారు.

ఘనంగా బాలల దినోత్సవం

నెహ్రూ వేషధారణలో విద్యార్థులు

సిద్దిపేట రూరల్, నవంబరు 13, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ శ్రీవాణి స్కూల్‌లో బుధవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నెహ్రూ, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయిల వేషధరణలతో అకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత నృత ప్రదర్శనలు నిర్వహించారు.అనంతరం పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.సత్యం మాట్లాడుతూ దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. చిన్నతనం నుంచి మంచి అలవాట్లను అలవర్చుకోని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేయాలి

వినతి పత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

హుస్నాబాద్ రూరల్, నవంబరు 13,ప్రభాతవార్త : పట్టణంలో మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, కమిషనర్ మల్లి ఖార్జున్‌గౌడ్‌లకు అభిమాన సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు బత్తుల శంకర్‌బాబు మాట్లాడుతూ హుస్నాబాద్‌లో కొన్ని ప్రధాన చౌరస్తాలలో భారతరత్న, మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహ ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. అటల్ బిహారి వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సంఘం సభ్యులు గాదాసు రాంప్రసాద్,వరియోగుల అనంతస్వామి, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్,రమణ తదితరులు ఉన్నారు.

పంటల సాగుపై అవగాహన ఉండాలి : ఎవో

అక్కన్నపేట, నవంబరు 13, ప్రభాతవార్త : పంటల సాగుపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా అన్నారు.బుధవారం రోజున మండలంలోని గండిపల్లి గ్రామంలో ఏఈవో శ్రీలత ఆధ్వర్యంలో మొక్కజొన్న,పొద్దు తిరుగుడు , ఉచిత విత్తనాలతో పాటు లింగాకర్షన బుట్టలు తదితర పంటలు,పంటల్లో వచ్చే చీడ పురుగుల గురించి వ్యవసాయ పరిశోదన స్థానం తోర్నాల శాస్రవేత్తలు పల్లవి,విజయ్‌లు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో విజయ్‌తో పాటు రైతులు,గ్రామస్తులు ఉన్నారు.

కుల గణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్, నవంబరు 13, ప్రభాతవార్త : పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆ పార్టీ నేత ఉడెం సారిక శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న టీసీ కుల గణన సర్వేను విజయవంతం చేయాలన్నారు. ఇంటి వద్దకు వచ్చే అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కుల గణనతో రాజకీయ ఆర్థికంగా సామాజికంగా అన్ని రకాలుగా ఉపయోగపడుతుందన్నారు. కుల గణన చేపట్టిన సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు బిఆర్ఎస్ అడ్డుపడుతూ ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఆరు గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలి

జగదేవ్‌పూర్, నవంబరు 13 (ప్రభాతవార్త): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మండల విద్యాధికారి ఎం.మాధవరెడ్డి అన్నారు. బుధవారం అలిరాజపేట గ్రామంలోని సెయింట్ విన్సెంట్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ సిస్టర్ జానెట్, ఫాదర్ అనిల్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అలిరాజపేటలో క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఈఓ మాధవరెడ్డి

సమగ్ర సర్వే వివరాలు అంతా గోప్యమే

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

హత్నూర, నవంబరు 13, ప్రభాతవార్త: సర్వే వివరాలు గోప్యంగా ఉంటాయని, ప్రజలు సర్వేకు సహకరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు.బుధవారం హత్తురమండలం చందాపూర్, పల్పనూరు గ్రామాలలో సమగ్ర సర్వేను కలెక్టర్ క్రాంతి వల్లూరు. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే వివరాలు గోప్యంగా ఉంటాయని సర్వేపై ప్రజలు అపోహలు పెట్టుకో వద్దని, ఎన్యుమరేటర్లకు సరైన సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. సర్వేలో ఎలాంటి తప్పులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమగ్ర కుటుంబ సర్వే ఫారాలు నింపే విధానాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.సిబ్బందికి విరాలు నింపే విధానంపై అవగాహన కల్పించారు. గ్రామాలలో సిబ్బంది సర్వేకు వచ్చిన సమయంలో ఆయా కుటుంబాల వారు ఉండకపోవడంతో సర్వేలో జాప్యం జరుగుతున్నట్లు గ్రహించారు. రేపు సర్వే ఏ ఇండ్లు జరుగు

చందాపూర్‌లో సర్వేపనితీరును పరిశీలిస్తున్న కలెక్టర్

తాయో ముందుగానే ఆయా ఇండ్ల లో నివసించే వ్యక్తులకు సమాచారం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ ఆదేశించారు.సర్వే వివరాలు గోప్యంగా ఉంటాయని సర్వే రికార్డులు స్ట్రాంగ్ రూములలో భద్రపరుస్తామని ఎన్యుమరేటర్లు ప్రజలు తెలిపే వివరాలను కోడ్ రూపంలో రాస్తున్నందున ప్రజలు సర్వేపై ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. సర్వే వివరాలు వెంట వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఎన్యుమరేటర్లకు కలెక్టర్ సూచించారు. సూపర్వైజర్లు నోడల్ అధికారులు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎన్యుమరేటర్లకు అవసరమైన సలహాలు సూచనలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ ఆర్ స్వప్న , తహసీల్దార్ పర్వీన్ షేక్, ఎంపిడిఓ శంకర్, ఎన్యుమరేటర్లు , అధికారులు పాల్గొన్నారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి తెలిపారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు)తో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 14 నుంచి 20 వరకు ప్రతి రోజు చిత్ర లేఖనం, వ్యాసరచన, క్విజ్‌పోటీలు పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. 14న చిత్రలేఖనం ఉదయం 11 గంటలకు, 15న పుస్తక ప్రదర్శన, 16 క్విజ్ పోటీలు, 17న కవి సమ్మేళనం మధ్యాహ్నం 2 గంటలకు 18న వ్యాసరచన పోటీలు, 19న మహిళా దినోత్సవం, ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 20న ముగింపు సమావేశంలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం ఉదయం 11 గంటలకు నిర్వహించడం

మాట్లాడుతున్న లింగమూర్తి

జరుగుతుందని చెప్పారు. ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు సీనియర్లు, ముగ్గురు జూనియర్లు పోటీలలో పాల్గొనాలని అందుకు హెచ్ఎంలు చొరవ తీసుకోవాలని కోరారు.పోటీలో పాల్గొనే విద్యార్థులు తమ పేర్లను 14న గ్రంథాలయ అధికారికి అందించాలన్నారు. వారోత్సవాలకు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి హాజరవుతారని తెలిపారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యాదర్శి ఎం.సుధీర్, నంగునూర్ మండల పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్, నాయకులు గ్యాదరి మధు, గాయజుద్దీన్, నజ్జూ తదితరులు పాల్గొన్నారు.

నాచగిరిలో ఘనంగా కార్తీక దీపోత్సవం

వర్గల్, నవంబరు 13 (ప్రభాతవార్త): వర్గల్ మండలం నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి క్షేత్రంలో 12వ రోజు బుధవారం కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీపోత్సవ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన మహిళా భక్తులు భగవన్నామ స్మరణ చేస్తూ కార్తీక దీపాలు వెలిగించడం జరిగింది. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుధాకర్, నరేందర్, పాండు పాల్గొన్నారు.

ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి

గజ్వేల్, నవంబరు 13 (ప్రభాతవార్త): గజ్వేల్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని బ్రహ్మంగారిగుట్టపై కాలజ్ఞాని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 416వ జయంతిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతి పూజ, కళశారాధన, వీరబ్రహ్మేంద్రస్వామికి షోడష ఉపచార పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దశాబ్దాలుగా బ్రహ్మంగారి గుట్ట వద్ద గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రాంత ప్రజలు స్వామి వారిని ఆరాధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ సంఘం పట్టణ అధ్యక్షుడు గడియారం వెంకటేష్‌చారి, కోశాధికారి అరునోజి లక్ష్మీనర్సింహాచారి, గడియారం నాగరాజుచారి, ఉపాధ్యక్షుడు గడియారం వెంకటేశంచారి, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాసచారి, బాలబ్రహ్మం, ధర్మయ్యచారి, రాజుచారి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

సంగారెడ్డిమున్సిపాలిటి నవంబరు 13 ,ప్రభాతవార్త: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం బుదవారం జిన్నారం, గుమ్మడిదల మరియు కాశీపూర్‌లలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవంలో బాగంగా న్యాయ అవగాహనా సదస్సులు నిర్వహించారు. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి బి. రమేష్ మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టాలపైనా అవగాహనా ఉండాలని అన్నారు.

గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించలన్నారు. పిల్లలకు నిర్వహించిన వ్యాసరచన పోటీలు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు, ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి హరిష్ రావుకు వివాహ ఆహ్వానపత్రికను అందిస్తున్న దృశ్యం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావుకి వివాహ పత్రిక అందజేత

పటాన్‌చెరు, నవంబరు 13, ప్రభాతవార్త: జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టయ్యపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత బాశెట్టిగారి వేణుగోపాల్ కుమారుడు వివాహానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ బుధవారం మా మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావుకి ఆయన నివాసం వద్ద కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందజేసి, అనంతరం ఆయన ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి అనిల్ ప్రదీప్ రాజ్ కార్తీక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

గజ్వేల్, నవంబరు 13 (ప్రభాతవార్త): రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, పంజాల అశోక్‌గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మర్కంటి ఏగొండలు డిమాండ్ చేశారు. బుధవారం మార్కెట్ యార్డులో ధాన్యాన్ని, భూసార పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 82 లక్షల 20వేల నిధులతో అధునాతన భూసార పరీక్ష కేంద్రాన్ని నిర్మించినప్పటికీ అది వృధాగా ఉందని, గజ్వేల్ ప్రాంతంలో అత్యధికంగా 100కు పైగా ఫర్టిలైజర్స్ షాపుల్లోరే ఆర్గానిక్ మందులు లేవన్నారు. భూసార పరీక్షలు నిర్వహించేందుకు డిసెంబరు, మే నెలల్లో మాత్రమే సాధ్యమవుతుందని, ప్రభుత్వం భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు మేలుచేయాలని సూచించారు.కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పంజ బాలు, ఉప్పల మధుసూదన్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పెండ్యాల శ్రీనివాస్, మైస విజయ్, నాయిని సందీప్, బారు అరవింద్, పంజాల వెంకట్‌గౌడ్, దువ్వల రాజు, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

సమగ్ర సర్వేలో తప్పులు లేకుండా చూడాలి : ఎంపిడివో

జగదేవ్‌పూర్, నవంబరు 13 (ప్రభాతవార్త): రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్స్ తప్పులు లేకుండా నమోదు చేయాలని జగదేవ్‌పూర్ ఎంపిడిఓ బి.యాదగిరి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు తీగుల్, మునిగడప గ్రామాల్లో చేపట్టిన ఇంటింటి కుటుంబ సర్వేను మండల పంచాయతీ అధికారి ఎండి.ఖాజా మొహినొద్దీన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం సర్వే ఫాంలోని ప్రతి కాలంను నమోదు చేయాలని, ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులానికి సంబంధించిన, భూములు, రిజర్వేషన్లు వివరాలు అడిగి తెలుసుకొని మాత్రమే నమోదు చేయాలి కానీ ఎన్యుమరేటర్లు వ్యక్తిగత జోక్యం చేసుకోవద్దని అన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేయాలని ఎంపిడిఓ బి.యాదగిరి అన్నారు. తీగుల్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పౌష్టికాహార దీనోత్సవంలో పాల్గొని పలు సూచనలు చేశారు. పౌష్టికాహార లోపం వల్ల పిల్లలకు భవిష్యత్తులో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని, ప్రతి పిల్లవానికి సరైన సమయంలో

మునిగడపలో సర్వే ఫాంను పరిశీలిస్తున్న ఎంపిడిఓ యాదగిరి

పౌష్టికాహారం అందించి ఇమ్యునైజేషన్ చేయించాలన్నారు. అంతకు ముందు ఉపాధిహామీ పథకంలో భాగంగా గ్రామపంచాయతీలో చేపట్టిన 2024-25 ఉపాధిహామీ పనుల గుర్తింపు గ్రామ సభలో పాల్గొని ఎన్ఆర్ఈజిఎస్‌లో భాగంగా చేపట్టే తోటల పెంపకం, ఫాంఫండ్, రైతుల పంటపొలాలకు వెళ్లే మట్టి రోడ్లను అభివృద్ధి చేసుకోవడం లాంటి పనులను గుర్తించి రైతుల నుండి దరఖాస్తులు తీసుకోవాలని అన్నారు. గ్రామ రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వి.రాంరెడ్డి, ఎస్.హరీష్ కుమార్, నరేందర్, ఉపాధిహామీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వాసుదేవ్

మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగాలి

నంగునూర్, నవంబరు 13, ప్రభాతవార్త : మహిళలను గొప్ప వ్యాపార వేత్తలుగా తయారు చేయడమే ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసుదేవ్ అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిఎంఎఫ్ఎంఈ పథకం విధి విధానాలను పథకం పొందేందుకు అర్హతలను లబ్దిదారులకు క్షుణంగా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా అనేక రకాల యూనిట్స్ ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపారు. వ్యక్తిగత రుణాలతో పాటు గ్రూప్ రుణాలను పొంది ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ పథకం ద్వారా మండలంలో వివిధ రకాల ఎంటర్‌ప్రైజెస్‌ల ఏర్పాటుకు 18 మంది లబ్దిపొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం మహిపాల్, ఇంచార్జి ఎంపిడిఓ ప్రభాకర్‌రావుతో పాటు లబ్దిదారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చిన్నకోడూరు, నవంబరు 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన గోనెల రేణుక అనారోగ్యంతో బుధవారం మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఫస్ట్ ఫార్మర్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్‌గౌడ్ తన యువసేన సభ్యులకు రూ.10 వేలు అందజేశారు. దీంతో యువసేన సభ్యులు సోహెల్, రంజిత్, పరుశురాములు, విష్ణులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబీకులు అంత్యక్రియలు చేయలేని దుస్థితిలో ఉండడంతో రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసి చక్రధర్‌గౌడ్‌కు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేట అర్బన్, నవంబరు 13, ప్రభాతవార్త : విద్యార్థులు ఎలాంటి దంత సమస్యలు ఉన్నా వెంటనే సంబంధిత వైద్యుల వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని దంతవైద్యుడు అరవింద్‌కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో బుధవారం తెలంగాణ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ చాక్లెట్‌లాంటి తీపి పదార్థాలకు దూరంగా ఉంటే దంత సమస్యలు వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థులకు దంత సమస్యలపై అవగాహన కల్పించారు. 570 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం జితేందర్, వైద్యులు వి.నవీన్, ఎం.రమాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అధిక సాంద్రత పద్ధతిలో అధిక దిగుబడి

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం వెల్లడి

పత్తి పంటను పరిశీలిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

కొండపాక, నవంబరు 13, ప్రభాతవార్త : అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంట తొందరగా ఎదిగి వచ్చి దిగుబడి కూడా పెరుగుతుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రవికుమార్, ఉదయ్‌కుమార్, ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం కుకునూరుల్లిలో వ్యవసాయ శాఖ అధికారి గోవిందరాజుతో కలసి క్షేత్రస్థాయిలో పత్తి పంటలను పరిశీలించి రైతులకు అవగహన కల్పించారు. పత్తిని యంత్రాల ద్వారా సేకరించడం వల్ల సమయం, డబ్బు అదా అవుతుందని తెలిపారు. చమత్కార్ మందును కొట్టించి పంటను తొందరగా చేతికొచ్చే విధంగా, గ్రొత్ రెగ్యులేటర్స్ వాడి అధిక దిగుబడి సాధించాలని రైతులకు సూచించారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి ఎర్ర నేలలు, మధ్యస్థ నేలల్లో సాగు చేసినట్లయితే యాసంగిలో కూడా రెండవ పంట వేసుకోవడానికి అనువుగా ఉంటుందన్నారు. ఈ పద్ధతులను పాటించడం వల్ల సాధారణం కంటే అధిక దిగుబడి వస్తుందని వివరించారు.

మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

కొండపాక, నవంబరు 13, ప్రభాతవార్త : అనారోగ్యంతో మృతి చెందిన జప్తినాచారం గ్రామానికి చెందిన పబ్బోజు రాజు కుటుంబ సభ్యులను బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ పరామర్శించి, ఒదర్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజు మృతి చెందడం బాధకరమన్నారు, రాజు మృతి తనను ఎంతో కలిచి వేసిందని, కాంగ్రెస్ పార్టీ అ కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని తెలిపారు. కొమ్ము విజయ్ కుమార్ సోదరుడు కొమ్ము మల్లేశం అర్థిక సహాయంతో మృతుని కుటుంభానికి క్వింటాల్ బియ్యం అందించారు. అయన వెంట ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షుడు వడ్డకొండ రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, కిషన్, వీరబ్రహ్మం, బాల్‌రాజు, మల్లయ్య, సంజీవ్, విష్ణు, కర్ణాకర్ కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన ఉజ్వల్‌రెడ్డి

జహీరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త: కోహీర్ మండల పరిధిలోని బడంపేట గ్రామానికి చెందిన సజ్జాపూర్ నర్సింహులు అనారోగ్యానికి గురవడంతో కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందుకునేందుకు 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీమెంట్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి అందచేశారు. కార్యక్రమంలో కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంలింగారెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, నాయకులు పాల్గొన్నారు.

మండల వ్యవసాయాధికారిగా హరిక్రిష్ణ

సిర్గాపూర్, నవంబరు 13, ప్రభాతవార్త: మండల వ్యవసాయ అధికారిగా జి హరికృష్ణ బుధవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఏఈఓ బాధ్యతలు స్వీకరించిన హరికృష్ణకు మండలంలోని ఏఈఓలు స్వాగతం పలికారు. రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ అభివృద్ధికి తన వంతు సహకారం అందచేస్తానని హరిఖృష్ణ మండల రైతులకు భరోసా చెప్పారు.

బాధిత కుటు

సమగ్ర సర్వేలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ దేమె యాదగిరి

సమగ్ర సర్వేతో అన్ని వర్గాలు అభివృద్ధి : కౌన్సిలర్

రామాయంపేట, నవంబరు 13, ప్రభాతవార్త : సమగ్ర సర్వేవల్ల భవిష్యత్తులో అన్నివర్గాల కుటుంబాలు బాగుపడతాయని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని కౌన్సిలర్ దేమే యాదగిరి స్పష్టం చేశారు. రామాయంపేట పట్టణంలోని 6వ వార్డులో జరుగుతున్న ఆర్థిక, సామాజిక, విద్యా, కులగణన సర్వేను కౌన్సిలర్ దేమే యాదగిరి బుధవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా చేపట్టిన ఈ సర్వేను అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. దేశానికి ఒక రోల్ మోడల్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నారని అన్నారు. రామాయంపేట మున్సిపాలిటీలో ఉన్న ప్రజలందరూ సమగ్ర సర్వేకు పూర్తిగా సహకరిస్తున్నారని, 100 శాతం సర్వేను వినియోగించుకొని విజయవంతం చేయాలని కోరారు. సర్వేలోని వివరాలన్నీ గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్ పుష్పలత, ప్రజలు పాల్గొన్నారు.

కల గణనతోనే బడుగ బలహీన వర్గాల అభివృద్ధి

-కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్

రామచంద్రాపురం, నవంబరు 13, ప్రభాతవార్త: సమగ్ర కుటుంబ సర్వే, కులగణనతో బడుగు బలహీనవర్గాల అభివద్ధి తధ్యమని రామచంద్రా పురం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా చేసిన హామి మేరకు భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక మొదటిసారి తెలంగాణలో కులగణన నిర్వహిస్తున్నారని పుష్పనగేష్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో కార్పోరేటర్ నివాసంలో ఎఎంసి సురంజన్, సర్వేసర్, ఎన్యూమరేటర్, అధికారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిసి బి కురుమకులస్థులైన తాము సరేవ కొరకు మొదటి మొట్టగా అన్ని విధమైన సమాచారం ఇస్తా అని వివరించారు. కార్యక్రమంలో నాగభూషణం, తిరుమల గౌడ్, బుచ్చిరెడ్డి, వాసుదేవ్, చందు మాధవరెడ్డి, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

ఉప్పరిగూడెంలో సగర సంఘం సమావేశం

చౌటకూరు, నవంబరు 13, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణనపై మండలపరిధిలోని ఉప్పరిగూడెంలో జిల్లా నగర్ సంగం బుధవారం సమావేశం నిర్వహించారు. గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ నగర్ ఆధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఆర్ మురళికృష్ణనగర్ హాజరై పలు సూచనలు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నగర్ కుల సభ్యులు ఐకమత్యంతో నగరులసత్తా చాటుకోవాలని, కులగణన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కార్డు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో నగర విద్యార్థులకు యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్క సురేష్‌నగర్ నవీననగర్ దంపతులు తలపెట్టిన విద్యార్థులకు బ్యాగుల పంపకం నిర్వహిండం జరిగింది. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను ఆర్జించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మండల శివకుమార్ నగర, మల్లేశం నగర, గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు, మాజీ ఉప సర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ నగర సంగం సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

శివపార్వతుల కళ్యాణోత్సవానికి సాగర్‌శెట్కార్‌కు ఆహ్వానం

సాగర్ శెట్కార్‌కు ఆహ్వాన పత్రికను అందచేస్తున్న దృశ్యం

నారాయణఖేడ్‌టౌన్, నవంబరు 13,ప్రభాతవార్త: పట్టణంలోని మర్వాడి గల్లి లో కొలువున్న శ్రీకాశీనాథ్ మందిరంలో ఈ నెల 15వ తేదీన కార్తీక శుద్ధ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయంత్రం 6 గంటలనుంచి లోక కళ్యాణార్థం విశాలాక్షి సమేత విశ్వనాథ శాంతి కళ్యాణ మహోత్సవం, సామూమిక దీపోత్సవాల ఎ హాజరు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షులు భౌగి హన్మండ్లసేట్, గురుపంతులు, సాయిసంగమేశ్వర్, ప్రభురాజ్, సుదర్శన్ గౌడ్‌లు యువనేత సాగర్ శెట్కార్‌కు బుధవారం ఆహ్వానపత్రికను అందచేశారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరపాలి

బిఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

దేవాలయ నిర్మాణం కోసం విరాళం అందజేస్తున్న గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, నవంబర్ 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని బొంతపల్లి గ్రామంలో ఎల్లమ్మ, పోచమ్మల దేవాలయాల నిర్మాణానికి బిఆర్ఎస్ నేత, సీజీఆర్ ట్రస్టు చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి 1 లక్ష 116 రూపాయల విరాళాన్ని అందజేశారు. అలాగే నల్లవల్లి గ్రామ పరిధిలోని పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి 1 లక్ష 116 రూపాయల విరాళాన్ని చెక్కుల రూపంగా బుధవారం సీజీఆర్ ట్రస్టు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం ఉంటుందన్నారు. బిఆర్ఎస్ నేత ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సీజీఆర్ ట్రస్టు చైర్మన్, నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహాయం అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బొంతపల్లి ఆలయ కమిటీ చైర్మన్ కావలి శంకర్, సభ్యులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ముద్దంగుల ఎల్లయ్య, కమ్మని రాజు, నీరుడు విష్ణు, నాయకులు చక్రపాణి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, సూర్యనారాయణ, నల్తూరి యాదగిరి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రితో కలిసి ఐకెసిని సందర్శించిన ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, నవంబరు 13, ప్రభాతవార్త: నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడెం మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్‌ను మాజీ మంత్రి హరీష్‌రావుతో కలిసి బిఆర్ఎస్ రాష్ట్ర నేత వెన్నవరం ఆదర్శ్ రెడ్డి సందర్శించారు. కేంద్రంలో రైతులతో కలిసి మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. వరి పంటకు మద్దతు ధరతో పాటు 5వందల రూపాయల బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ తన మాటను నిలుపుకుంటూ వరిపంటకు బోనస్‌తోపాటు మద్దతు ధరను రైతులకు అందచేయాలని హితువు పలికారు. రైతులు మద్య దళారులను ఆశ్రయించే పరిస్థితులు కల్పిస్తోందని విచారం వ్యక్తం చేశారు.

హరీష్‌రావుతో కలిసి ఐకెసి సెంటర్‌ను సందర్శిస్తున్న ఆదర్శ్‌రెడ్డి

నేటి నుంచి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

సంగారెడ్డి బ్యూరో, నవంబరు 13 ప్రభాతవార్త: నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు మెదక్ పట్టణంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు చిలుముల సుహాసినిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీన ఉదయం 11 గంటలకు బాలల దినోత్సవం, దేశభక్తి గేయాలు, మ్యూజికల్ చైర్‌పోటీలు, గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. 15వ తేదీన పాటలపోటీల నిర్వహణ ఉంటుందని, 16వ తేదీన పుస్తక ప్రదర్శన, వ్యాచారచన పోటీలు, క్రీడల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ, ఇంటర్నెట్ ఉపయోగం సంబంధిత కార్యక్రమాలు, 17వ తేదీన ఆదివారం చదరంగం పోటీలు, 18వ తేదీన వక్తృత్వ పోటీ, నేటి సమాజంలో గ్రంథాలయాలు పాత్ర, మాదక ద్రవ్యాల నిర్మూలన చర్యలు, 19వ తేదీన మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలు, బాలికలకు రంగోలి పోటీలు, 20వ తేదీన ముగింపు సమావేశంలో బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలకు ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొనవలసి ఉంటుందని, రంగోలి పోటీలకు పది మందికి మించకుండా ప్రతి పాఠశాల నుండి ఒక గ్రూపు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల పేర్లను ఈ నెల 14వ తేదీలోగా గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణకు పంపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మాట్లాడుతున్న చిలుముల సుహాసినిరెడ్డి

ఆర్‌పీవో మధుసూదన్ రెడ్డికి సమస్యలను పరిష్కరించాలని వనతిపత్రం అందజేస్తున్న మాణిక్ యాదవ్

పటేల్‌గూడ కాలనీ సమస్యలను పరిష్కరించాలి

అమీన్‌పూర్, నవంబరు 13 ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్‌గూడ కాలనీకి సంబంధించిన పలు సమస్యలపై బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్‌వోపీ మధుసూదన్ రెడ్డికి బీఆర్ఎస్ యువనాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-2023కి సంబంధించిన పలు ఇంటి నెంబర్‌లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి ఆన్‌లైన్‌లో చూపిస్తున్నప్పటికీ కొంత మంది ఇంటి యజమానులకు డబల్ టాక్స్ చూపించడం జరుగుతుందని తెలిపారు. 12వ నెంబర్ రోడ్డు నుండి లోపల సుర్యోదయ కాలనీ వరకు వీది లైట్లు లేక రాత్రివేళ మహిళలు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పుకొచ్చారు. కాలనీలో కుక్కలబెడద ఎక్కువ ఉందని, కుక్కలను నియంత్రణ చేయాలని అధికారు లను కోరడం జరిగింది. రోడ్డు మీద దుమ్ము పేరుకపోవడంతో పాదచారు లకు, ద్విచక్ర వాహనదారులకు ఈ సమస్య సవాలుగా మారిందని, సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరడం జరిగిందని తెలిపారు.

యువతకు వాలీబాల్ కిట్లు అందజేత

అల్లాదుర్గం, నవంబరు 13, ప్రభాతవార్త: పుట్టిపెరిగిన స్వగ్రామంపై మమకారం, గ్రామ యువకులు సక్కడి దారిలో నడిచేందుకు క్రీడలు దోహదపడతాయన్న నమ్మకంతో గ్రామ యువకులకు వాలీబాల్ కిట్టును అందచేశారు. మండల పరిధిలోని బైరాన్‌దిబ్బ గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ బోయిని జనార్ధన్ గ్రామానికి చెందిన యువకులకు వాలీబాల్ కిట్టును బుధవారం అందచేశారు యువత క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడుమార్గాలకు దూరంగా ఉంటారన్న విశ్వాసం జనార్ధన్ వ్యక్తం చేశారు. క్రీడలు క్రమశిక్షణను నేర్పిస్తాయన్నారు. యువకులు చెడు మార్గాలను ఎంచుకుని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని సూచించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు కోరముని ప్రభు, వీరప్ప, శివ నంది, యూత్ సభ్యులు బసవరాజ్, సంగమేశ్వర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడిగా రాజేందర్



దాడిగె రాజేందర్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న చెన్నయ్య

నర్సాపూర్, నవంబరు 13, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మాల మహానాడు సమావేశంలో మెదక్ జిల్లా అధ్యక్షుడిగా దాడిగె రాజేందర్‌ను నియమించారు. సమావేశంలో జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా దాడిగె రాజేందర్ మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడిగా నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు. మెదక్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు జాతీయ అధ్యక్షులు చెన్నయ్యను రాజేందర్ శాలూవాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ జిల్లాలో మాలమహానాడు బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

ఆదిలక్ష్మినారాయణ స్వామి ఆలయ భూములను కాపాడాలి

నర్సాపూర్, నవంబరు 13,ప్రభాతవార్త: నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీఆదిలక్ష్మినారాయణస్వామి ఆలయ భూములను కాపాడాలని సీతారాంపూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులతోపాటు ఆదిలక్ష్మినారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ వీరప్పగురూజీ కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్‌లోని శ్రీఆదిలక్ష్మినారాయణస్వామి ఆలయ భూములు నర్సాపూర్‌లోని సర్వేనెంబర్ 221 నుండి 728 వరకు 150 ఎకరాల్లో ఉందన్నారు. ఆలయ భూముల్లో కొందరు అక్రమంగా మట్టిని తవ్వుకుంటున్నారని, అదేవిదంగా చెత్తచెదాలతో పూర్తిగ నిండిపోయి కంపు కోడుతుందని తెలిపారు. అంతేగాక కొందరుగుర్తు తెలియని వ్యక్తులు రాత్రి పూట ఎవ్వరికి తెలియకుండా ఈ భూముల్లోనుండి మురికి కాలువలు తీసి ఈ మురికి నీటిని సీతారాంపూర్ చెరువులోకి వెళ్ళె విదంగా చేశారని వారూ ఆరోపించారు. ఈమేరకు ప్రభుత్వ అదికారులు ఎండోమెంట్ అదికారులు ప్రజా ప్రతినిధులు ఈ ఆలయ భూముల కాపాడాలని కోరుతూ ఈ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఆలయ భూములనుండి అక్రమంగా తవ్విన మురికి కాలువ దృశ్యం

ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రమాదేవి

రైతుల నుంచి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

-మెదక్ ఆర్డీవో రమాదేవి

మెదక్ రూరల్, నవంబరు 13 ప్రభాతవార్త: రైతుల నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. మంగళవారం మెదక్ మండల పరిధిలోని మాచవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబందిత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కులగణన సర్వేను పరిశీలించిన ఆర్డీవో

సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో మహిపాల్, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు

నర్సాపూర్, నవంబరు 13, ప్రభాతవార్త: నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న ఇంటింటి కుటుంభ కులగణన సర్వేను శుబుదవారం నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డులో ఎన్యుమరేటర్‌లు నిర్వహిస్తున్న సర్వేను మండల తహశీల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ మేరకు ఈ ఇంటింటి కుటుంభ సర్వేను ఎటువంటి తప్పులు లేకుండా చేయాలని ఆయన ఎన్యుమరేటర్‌లకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో మహిపాల్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్యుమరేటర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొల్చారంలో బాయిల్డ్ రైస్ మిల్ వేలంపాట

కొల్చారం, నవంబరు 13 ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణానికి చెందిన పైడి శ్రీధర్‌గుప్తా ప్రభుత్వ సివిల్ సప్లైకి చెల్లించవలసిన బకాయిల చెల్లింపుల కింద కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామ శివారులోని శ్రీధర్ గుప్తా స్థిరాస్తులను బుధవారం రెవెన్యూ చట్టం కింద వేలం వేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ గఫార్ మియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేలం పాటకు నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. పైడి శ్రీధర్ గుప్తా సివిల్ సప్లైకి బకాయి పడ్డ మొత్తంలో మండలంలోని వరిగుంతం గ్రామ శివారులోని స్థిరాస్తుల్లో ఒకటైన నిర్మాణంలో ఉన్న బాయిల్డ్ రైస్ మిల్, రెండవది వరిగుంతం గ్రామంలోని మూడున్నర ఎకరాల వ్యవసాయ పొలం ఉన్నాయి. గతంలో జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు మూడుసార్లు వేలంపాట నిర్వహించగా వేలం పాట పాడేందుకు ఎవరు ముందుకు రాలేదు. మరోసారి వేలంపాట నిర్వహించారు. నిజాంబాద్ జిల్లాకు చెందిన తాటిపల్లి శివ రాములు వేలంపాట పాడి బాయిల్డ్ రైస్ మిల్లును రూ.9.50 కోట్లకు, వ్యవసాయ పొలాన్ని రూ.1.76 కోట్లకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వేలంపాట పాడిన మొత్తంలో రెండు రోజుల్లోగా 20 శాతం చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ నాగవర్ధన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, ఎస్ఐ మహమ్మద్ గౌస్, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది సాయిలు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు : సిడిపివో

నారాయణఖేడ్, నవంబరు 13 ప్రభావార్త: టీచర్లు, ఆయాలు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీడీపీఓ ఎన్.సుజాత అన్నారు. బుధవారం నారాయణఖేడ్ మండల పరిధిలోని చాప్టా(కె), చాప్టా(1), మండల కేంద్రమైన సిర్గాపూర్ 3, వాసర్ 2, వాసర్ 3 తదితర అంగన్‌వాడీ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ సెంటర్లకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న బాలమృతం, గుడ్లు పాల సరఫరా ఏ విధంగా జరుగుతుందని టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఆయా అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించగా ప్రభుత్వం నుంచి సరఫరా చేస్తున్న గుడ్లను తూకం చేయగా ఒక్కో గుడ్డు సుమారుగా 45 గ్రాముల నుంచి 50 గ్రాముల వరకు ఉన్నాయి. ఒక ట్రే బాక్సు బరువు చూడగా 1కిలో 500 గ్రాములు ఉన్నాయన్నారు. కాగా పాల పాకెట్లను పరిశీలించగా వాటి గడువు ఏప్రిల్ 2025 సంవత్సరం వరకు కాల పరిమితి ఉందన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లకు సరఫరా అయ్యే పాలు, గుడ్ల పదార్థాలపై అంగన్ వాడీ సెంటర్లకు వచ్చే గర్భిణీలకు, బాలింతలతో మాట్లాడగా పాలు, గుడ్లు, బాలమృతం తదితరవి మంచిగానే ఉన్నాయని సీడీపీఓకు సమాధానం ఇచ్చారు. దామర చెరువు, ముర్కుంజాల్, తుర్కపల్లి తండా, సెంటర్లలో కొన్ని వస్తువులు బాగాలేవని ఫిర్యాదులు రావడంతో వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వస్తువుల సరఫరాలో కాంట్రాక్టరు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని సీడీపీఓ తెలిపారు.

కొందరు గిట్టని వారు ఎవరైనఉంటే వ్యక్తిగతంగా ఏవైన సమస్యలు ఉంటే బయట మాట్లాడుకోవాలి తప్ప అంగన్‌వాడీ సెంటర్లపై టీచర్లపై ఆరోపణలు చేయడం సరైందికా దన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ మంజుల, ప్రమీల, ప్రశాంతి, సుజాత, జమున, ఆయా సెంటర్ల అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

చెరువులో చేప పిల్లలను వదులుతున్న దృశ్యం

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

-జిల్లా మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ భరత్

వెల్దుర్తి, నవంబరు 13 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని జిల్లా మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ భరత్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని కుడి చెరువు, దేవతల చెరువుల్లో ఉచిత చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా కుడి చెరువులో 1 లక్ష 85 వేలు, దేవతల చెరువులో 1 లక్ష 85 వేల 250 చేప పిల్లలను వదిలారు. మృగాల, బొచ్చ, రవ్ రకాల చేపలను వదిలారు. మత్స్యకారులను ఉచిత చేప పిల్లలను పెంచి ఆర్థింగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు చెరువుల, కుంటల్లో ఉచిత చేప పిల్లలను వదలడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వందన, మత్స్యశాక సిబ్బంది బస్వరాజ్, యాదగిరి, వెల్దుర్తి గంగపుత్ర సంఘం అధ్యక్షులు బాల్‌రాజ్, మాజీ అధ్యక్షులు పరమేశ్వర్, కార్యదర్శి అశోక్, మాజీ కార్యదర్శి నగేష్, కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు సత్యనారాయణ, అశోక్, రమేష్, మహేష్, సత్తయ్య, సురేష్ పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నారాయణఖేడ్ టౌన్, నవంబరు 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని చల్లగిద్ద తండాకు చెందిన సునీత బాయి, పోతాన్‌పల్లి(ఎం)కుచెందిన చాకలి రుకుంబాయిలు అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందుకునేందుకు సునీతబాయికి రూ. 25,500, చాకలి రుకుంబాయికి 19 వేల రూపాయల సిఎఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించి అందచేశారు. చెక్కులు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పరమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్‌సేట్, మాజీ ఎంపిటిసి నారాయణ, నాయకులు సర్దార్ నాయక్, విజయ్‌కుమార్ యాదవ్, పోచయ్య తదితరులు ఉన్నారు.

ముక్తాపూర్‌ను సందర్శించిన డిఎల్‌పిఓ

నాగల్‌గిద్ద, నవంబరు 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామ పంచాయితీని డిఎల్‌పిఓ సంజీవరావు బుధవారం సందర్శించారు. పంచాయితీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించడంతో పాటు గ్రామంలో పారిశుద్యం, సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రీయను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కిష్టపర్ ఉన్నారు.

ముక్తాపూర్ చౌరస్తాలో రోడ్డు మరమ్మతులు

నాగల్‌గిద్ద, నవంబరు 13, ప్రభాతవార్త: మండల కేంద్రం నుంచి ముక్తాపూర్ వరకు రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారులు నిత్యం పాట్లు పడుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తుండటంతో సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచనల మేరకు ఆర్‌అండ్‌బి అధికారులు రోడ్డుకు మరమ్మతు పనులు చేయడం ప్రారంభించారు. రోడ్డు మరమ్మత్తు పనులను ఆర్‌అండ్‌బి ఏఈ శ్రీనివాస్ నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు.

తల్లిదండ్రులకు అక్షరాభ్యాసం

మనూర్. నవంబరు 13, ప్రభాతవార్త: 7,8,9వ తరగతుల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థుల నిరక్షరాస్యులైన తల్లిదండ్రులకు వారి పిల్లలచే రానున్న రోజుల్లో అక్షరాభ్యాసన చేయించనున్నట్లు వయోజన విద్యాధికారి విఠల్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బోరంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7,8,9వ తరగతుల్లో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం అయిన ఎందరి తల్లిదండ్రులు నిరక్షరాస్యులుగా ఉన్నారో తెలుసుకున్నారు. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులకు వారి చిన్నారులనే వాలంటీర్లుగా ఎంచుకుని అక్షరాస్యులుగా మార్చడానికి త్వరలో పుస్తకాలను పంపిణి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు సిహెచ్ నర్సప్ప, సిహెచ్ విజయకుమార్, టీ సాయిబాబా, కె రవికుమార్, ఎ నర్సింలు, వై నర్సింలు, ఎం అనూష, ఏ జగదీష్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

మనూర్, నవంబరు 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని బోరంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందుకుంటున్న 25 మంది పేద విద